



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 09 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00

## కలలో కూడా ఊహించని విధంగా

# శిక్ష విధిస్తాం

- ఉగ్రవాదులకు ప్రధాని మోదీ హెచ్చరిక



(ఏప్రిల్ 24) : జమ్మూకశ్మీర్‌లోని పహెల్గామ్‌లో అమాయక పర్యాటకులను బలితీసుకున్న ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక చేశారు. కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని అన్నారు. బీహార్‌లోని మధుబనిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని తొలిసారిగా కశ్మీర్ ఘటనపై స్పందించారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదని, భారత్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఉగ్రవాదానికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారితో పాటు, దాడి వెనకున్న కుట్రదారులను కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని అన్నారు. అంతకుమునుపు.. ఉగ్రవాదానికి బలైన వారికి సంతాప సూచకంగా ప్రధాని ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం.. ప్రసంగిస్తూ ఉగ్రమూకలకు, వారిని ప్రోత్సహిస్తున్న వారికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. "వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు" అని మోదీ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం

2లో




## ఉగ్రవాదుల్లో ఇద్దరు పాకిస్తానీలు.. వారి గురించి చెబితే

# 20 లక్షల రివార్డ్

(ఏప్రిల్ 24) : పహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. దాడిలో పాల్గొన్నారని అనుమానిస్తున్న ముగ్గురు వ్యక్తుల చిత్రాలను అనంత్ నాగ్ పోలీస్ శాఖ గురువారం విడుదల చేసింది. పోలీసుల నోటీస్ ప్రకారం.. ముగ్గురు అనుమానితుల్లో హసీమ్ ముసా అలియాస్ సులేమాన్, అలి భాయ్ అలియాస్ తల్హా భాయ్ ఇద్దరూ పాకిస్తాన్‌కు చెందిన వారు. మూడో వ్యక్తి అబ్దుల్ హుస్సేన్ థోకర్‌ది జమ్మూకాశ్మీర్ జిల్లాలోని అనంత్‌నాగ్ జిల్లా. ఈ ముగ్గురు పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ లష్కర ఈ తోయిబాకు చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. పాకిస్తాన్‌కు చెందిన ఆ ఇద్దరు అనుమానితుల గురించి సరైన సమాచారం ఇచ్చిన వారికి 20 లక్షల రూపాయలు రివార్డు ఇస్తామని పోలీసు శాఖ ప్రకటించింది.

ఇక, మంగళవారం జరిగిన ఉగ్రదాడిలో మొత్తం 26 మంది చనిపోయారు. వీరిలో 25 మంది ఇండియాకు చెందిన వారు కాగా.. మిగిలిన ఒక వ్యక్తి నేపాల్‌కు చెందినవాడు. ఉగ్రవాడిలో మరణించిన 26 మంది మృతదేహాలు పోలీస్ ఫార్మాలిటీస్ తర్వాత సొంతూళ్లకు పంపేశారు.

మిగతా 2లో...

# పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

- గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం
- ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 24 : తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్య క్షుడు కేసీఆర్ ఉద్యమ నినా దాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్స వం సందర్భంగా కేటీఆర్ బీఆర్ఎస్ హయాం లో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజంచేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్న వేళపల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది.

2లో

# స్కూటీలు..తులం బంగారం ఏమాయె

- ప్రజలు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ
- వరంగల్ పర్యటనలో కవిత విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

వరంగల్, ఏప్రిల్ 24 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని, అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. వరంగల్ జిల్లాలో గురువారస్త్రం ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కు లు తీర్చుకున్నారు. అనంతరం ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్స వ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్‌లో సభ పెడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని కవిత గుర్తు చేసారు.

2లో



# ముగిసిన వాన్స్ భారత్ పర్యటన

- జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా భారత్ సంబంధాల పై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబ సమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే.




(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట, ఏప్రిల్ 24 : జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్గాంలో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యం పుణ్యం తెలవని 27 మంది పర్యాటకులను ఉద్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతు న్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150 మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

## రాహుల్ విదేశాలకు

# వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి

- మెదక్ ఎంపి రఘునందన్ రావు



## సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే రామగుండం నగరపాలక సంస్థలో వివరాలు నమోదు చేసుకోవాలి

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేస్తున్న సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు తాము సేకరించిన మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా రామగుండం నగర పరిధిలోని మల్కాపూర్ లో ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఎఫ్ఎస్ టిపికు తరలించాలని అదనపు కలెక్టర్,స్థానిక సంస్థలు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఎఫ్ ఎ సి అరుణ శ్రీ కోరారు. జిల్లాలోని సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే అన్ని వాహనాలు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో తమ వివరాలు నమోదు చేసుకొని అనుమతి పొందాలని అన్నారు.నగర పాలక సంస్థ అనుమతి పొందకుండా పని చేస్తున్న సెప్టిక్ టాంక్ వాహనాలకు ,మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేస్తున్న వాహనాలకు జరిమానా విధించి వాహనం సీజ్ చేయడం వంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఎవరైనా అనుమతి పొందకుండా వుంటే తమ వాహన వివరాలతో వెంటనే రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ను సంప్రదించాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాల సేవలు పొందడం కొరకు ప్రజలు ఫోన్ నెం. 14420 ను సంప్రదించాలని సూచించారు.



## పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలి

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : కాశ్మీర్ లోని పహల్గాంలో మారు పోలీసు వేషంలో వచ్చి విచక్షణ రహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని, గురువారం ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, షేక్ హుస్సేన్ బాజీలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమీషా రాజీనామా చేయాలని, ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు గాయపడిన పౌరులకు 50 లక్షలు నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాశ్మీర్ లో పర్యాటకులను కిరాతకంగా చంపిన జిహాద్ పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి అంతమొందించాలని, ఉగ్రదాడికి కారణమైన పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరి చేయాలని, వాణిజ్య వ్యాపార పర్యటక రంగాలపై ఆంక్షలు విధించాలని వారు తెలిపారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉద్దేశం అని ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని దేశ వ్యాప్తంగా ఉన్న పౌరులంతా ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

## కలలో కూడా ఊహించని విధంగా శిక్ష విధిస్తాం..

చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ పాక్‌పై పలు చర్యలకు ఉపక్ర మించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది.

# నిరుపేద కుటుంబానికి వ్యాల్ల హరీష్ రెడ్డి చేయూత..!

### - విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం..!



గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్ కు చెందిన నిరుపేద ముస్లిం కీర్తి శేషులు అజీమ్ కుమార్తె ఆఫీఫా వివాహ ఖర్చులకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆదేశానుసారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మాజీ కో అప్షన్ మేంబర్ తస్నిమ్ భాను జహీద్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తస్నిమ్ భాను మాట్లాడుతూ.. సప్త సముద్రాల అవుతల అమెరికాలో వున్నా కూడా రామగుండం నియోజకవర్గంలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకొని వారి సమస్యలు పరిష్కారించే విధంగా ఆర్థిక సహాయం అందించడంలో వ్యాల్ల హరీష్ రెడ్డి ముందుంటారని ముస్లిం సమాజంలో వారి సేవల వలన చాలా మంది పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు. రామగుండం నియోజకవర్గం ముస్లిం సమాజం తరుపున వారికి ధన్యవాదములు తెలియజేస్తూన్నామన్నారు. అదేవిధంగా వ్యాల్ల హరీష్ రెడ్డి గత 5 సంవత్సరాలుగా అనేక పేద ముస్లిం యువతుల వివాహలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో 500మంది ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా నిత్యావసర సరుకుల పంపణి చేసి పేద కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునే అవకాశం కల్పించిన వ్యాల్ల హరీష్ రెడ్డికీ రామగుండం నియోజకవర్గ ముస్లిం తరుపున ధన్యవాదములు తెలియజేసున్నాం అని అన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో %దీ=హా% నాయకులు పొలాడి శ్రీనివాస్ రావు, బూరుగు వంశీకృష్ణ, రొడ్డ సంపత్, కొల్లూరి ప్రసాద్, షఫీ ఖాన్ ముస్లిం మత పెద్దలు తహసీన్, జానీ మియా, ఖాజా మయి నోద్దిన్, షాకీర్ మౌలానా, ఫరూక్ బాయ్, పర్వీన్ రహీమా తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీలు..తులం బంగారం ఏమాయె

### ప్రజలు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కేసిఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే లాగా రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత ఉందని, ఎల్కతుర్తి సభలో ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు- చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తేలిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుల్లారా అవాకలు చెవాకులు పేలుస్తున్నారు. మా సభలో పల్లీలు, బఠానీలు అమ్ముకునే అంత మంది కూడా మీరు ఉండరు. అవాకులు, చివాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రూపాంతరం చెందడం అనేది సర్వసాధారణం.. టీ-ఆర్ఎస్ బీఆర్ఎస్ గా రూపాంతరం మాత్రమే చెందింది.. పార్టీ మారలేదని ఆవిడ మాట్లాడారు.

# ఉగ్రవాదుల్లో ఇద్దరు పాకిస్తానీలు.. వారి గురించి చెబితే 20 లక్షల రివార్డ్

గురువారం పలువురి అంత్యక్రియలు జరిగాయి. చనిపోయిన 26 మందిలో నెల్లూరులోని కావలికి చెందిన మధుసూదన్ రావు కూడా ఉన్నారు. మధుసూదన్ రావు కుటుంబాన్ని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. మధుసూదన్ రావు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

**ప్రధాని మోదీ ఉగ్రరూపం**

పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. దాయాది దేశం పాకిస్తాన్‌పై అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. బీహార్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నమోదీ ఉగ్రవాదులకు, ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న వారికి హెచ్చరికలు జారీచేశారు. 'ప్రతీ ఒక్క ఉగ్రవాదిని, వారిని ప్రోత్సహిస్తున్న వారిని భారత్ గుర్తిస్తుంది. పట్టుకుని శిక్షిస్తుంది. వారిని భూమి అంచుల వరకు తరుముతాము. ఉగ్రవాదాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని తేల్చి చెప్పారు. ఇక, పాకిస్తాన్‌తో సంబంధాలకు సంబంధించి.. కేంద్ర ప్రభుత్వం పలు కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌కు సింధు జలాల నీటి సరఫరాను నిలిపివేసింది. పాకిస్తాన్ టు ఇండియా రాకపోకలను కూడా నిలిపివేసింది. పాకిస్తాన్ వీసాతో ఇండియాలో ఉంటున్న వారిని రెండు రోజుల్లో వెళ్లిపొమ్మని ఆదేశించింది.

# 14 మంది మావోయిస్టుల లొంగుబాటు




వరంగల్, ఏప్రిల్ 24 : ఓవైపు నక్స్లస్ ఏరివేత కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్న వేళ... కొందరు లొంగుబాట పట్టారు. వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ. 25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ..రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహి స్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ. 25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం.



## ఉగ్రదాడి మృతులకు ఘనంగా నివాళులు అర్పించిన ఉపాధిహామీ కూలీలు..

మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : మంథని మండలం విలోచవరం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశ్మీరు మృతులకు ఉపాధిహామీ కూలీలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ.. కాశ్మీర్ లోని హల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారని అతి క్రూరమైన ఈ చర్యను వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

మొదటిపేజీ తరువాయి

సమైక్య పాలనలో దశాబ్దాలపాటు దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.



## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి ఎన్ జి పనులను పరిపాలనాధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. వరంగల్ మంచిర్యాల మధ్య నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని. ఆదేశించారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ చెలింపులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న ఇరిగేషన్ డిఈ కార్యాలయంతో పాటు ఇతర కార్యాలయాలు, అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు.



# పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 24 : ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.



# ఎన్‌డిఏ కూటమిలో చేరేందుకు కెటిఆర్ తహతహ

## - జనతా గ్యారేజీలో హీరో కొడుకే విలన్
## - అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 24 : ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు–ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీ–ఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకా.. టీ–ఆర్ఎస్ పార్టీకా అని నిలదీశారు. తెలంగాణలో టీ–ఆర్ఎస్ పార్టీ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పారు. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్ అయ్యారని.. బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా అని సెటైర్లు గుప్పించారు. కమలం పువ్వు కాడికి గులాబీ పువ్వును అంటగడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తాము వేర్వేరు కాదని కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటు–న్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకి తమకు సారూప్యత ఉందని కేటీ–ఆర్ చెప్పడం లేదా అని నిలదీశారు. హెచ్‌సీయూ భూముల విషయంలో బీఆర్ఎస్ హ్యాండిల్స్ నుంచి ఫొటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.



# రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

## - కాశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ
## - రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్24 : కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించు కుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు– తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు– సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ– దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.



# మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

## - కాశ్మీర్ ఘటనపై సంపూర్ణ మద్దతు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : ప్రధాని నరేంద్రమోడీకి, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఫోన్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరువురు నేతలు చర్చించు కున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడికి పాల్పడిన టె–ర్రరిస్టుల్ని, వారి మద్దతుదారుల్ని న్యాయం ముందు నిలబెట్టాలనే భారతదేశ దృఢ సంకల్పానికి ఇజ్రాయిల్ మద్దతుగా నిలిచింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా –2 కూడా ప్రధాని మోడీకి ఫోన్ చేసినట్లు– విదేశాంగ శాఖ తెలిపింది. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశానికి మద్దతుగా ఉ ంటామని చెప్పారు. బుధవారం, భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సాంకేతికత, పద్ధతి మరియు నిఘా వంటి రంగాలలో భారతదేశానికి నిరంతర సహకారం ఉంటు–ందని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు, ఈరోజు తెల్లవారుజామున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కి ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్ ఫోన్ చేసి, సంఘీభావం ప్రకటించారు.






# పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## - సుబేదారి పిఎస్ కేసులో అరెస్ట్ చేయొద్దని ఆదేశం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 24 : పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.. సుబేదారి పీఎస్‌లో నమోదైన కేసులో అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. సోమవారం వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశించింది. దర్యాప్తు కొనసాగించొచ్చని, పోలీసులకు సహకరించాలని కౌశిక్ రెడ్డికి సూచించింది.. క్వారీ యజమాని మనోజ్‌ను 50లక్షల ఇవ్వాలంటూ బెదిరించాడని కౌశిక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు సుబేదారి పీఎస్‌లో కేసు నమోదైంది. కేసును కొట్టేయాలంటూ పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షయల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు.. 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని న్యాయవాది కోర్టుకు తెలిపారు.. కమలాపూరం మండలం వంగపల్లిలో క్వారీ నిర్వహిస్తున్న మనోజ్.. 2023 అక్టోబర్25న 25లక్షల రూపాయలు కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించినట్లు– వాంగ్మూలం ఉంది కదా అని పీపీని హైకోర్టు ప్రశ్నించింది.. బెదిరించడంతో రూ. 25లక్షలను కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించాడని పీపీ స్పష్టం చేశారు. ఇప్పుడు రూ. 50 లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. 2023లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని పీపీని హైకోర్టు ప్రశ్నించింది. కౌశిక్ రెడ్డిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశిస్తూ 28వ తేదీకి విచారణ వాయిదా వేసింది.



# హైదరాబాద్‌లో విదేశీయుల తిష్ట

## - వీసా గడువు ముగిసినా ఇక్కడే మకాం
## - మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 24 : హైదరాబాద్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉం దని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సూచించారు. వీసా గడువు తీరిన చాలా మంది బంగ్లా, పాక్ దేశస్థులు హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. వీరందరిని వెంటనే వెనక్కి పంపి వేయాలని డిమాండ్ చేశారు. వీరి ఏరివేతకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ లో స్లీపర్ సెల్స్ ఉన్నారని గతంలో చాలా సందర్భాల్లో రుజువైందని.. స్లీపర్ సెల్స్ కు హైదరాబాద్ ఎంపీ మద్దతు ఉందని ఆరోపించారు. దీంతో పాటు బీఆర్ఎస్ ఉ త్సవాలపై కూడా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడారు. 'బీఆర్ఎస్ ఏం సాధించిందని ఉ త్సవాలు జరుపుతున్నారు యువరాజుకి పట్టం కట్టేందుకు ఉత్సవాలు చేస్తున్నారా? బీర్ఆర్ఎస్ రూలింగ్ లోనే కాదు... ప్రతిపక్షంలో కూడా ఫెయిలైన పార్టీ. బీఆర్ఎస్ కు సేనాధిపతి తిరుగుబాటు తప్పదు. మిషన్ కోసం ఏర్పాటు చేసిన పార్టీ కమీషన్‌లు తీసుకుంది. నాలుగు కోట్ల మంది కొరకు పార్టీ అని ఒక్క కుటు–ంబానికే పరిమితం చేశారు. బీఆర్ఎస్‌కు ఉ త్సవాలు జరుపుకునే అర్హత లేదని మండిపడ్డారు.

# వరంగల్‌లో గులాబీ మాస్ జాతరకు భారీ ఏర్పాట్లు



(ఆకాంక్ష న్యూస్)

వరంగల్, ఏప్రిల్ 24 : తెలంగాణలో పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బిఆర్ ఎస్ పార్టీ సిద్దమయ్యింది. వరంగల్ జల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27వ తేది జరగబోయే ఈ సభకు గతంలో ఎన్నడూ లేనివిధంగా జన సమీకరణ చేపట్టింది. అందుకే అదేస్థాయిలో ఏర్పాట్లను సైతం చేస్తోంది గులాబీ దళం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా 25ఏళ్ల క్రింత ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర సమతి (టిఆర్ ఎస్ ), రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించడంతోపాటు దాదాపు దశాబ్దకాలం నూతన రాష్ట్రాన్ని పాలించి చరిత్ర సృష్టించింది. దేశ రాజకీయాల్లో? చక్రం తిప్పాలనే వ్యూహంతో టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చుకున్న గులాబీపార్టీకి అధికారం దూరమైంది. ఇప్పుడు ఏర్పాటు చేయబోతున్న ఈ భారీ సభ అత్యంత కీలకంగా మారింది. ఓటమి తరువాత ప్రజాసమస్యలపై విమర్శలకు కాస్త గ్యాప్ తీసుకున్న కేసీఆర్, వరంగల్ రజతోత్సవంలో మరోసారి తన మార్క్ వ్యూహత్మక రాజకీయ విమర్శలతో అధికారపార్టీకి చుక్కలు చూపించేందుకు సిద్దమైంది. వరంగల్‌లో ఈనెల 27వ తేది జరగనున్న వేడకులకు గులాబీ శ్రేణులు ఆశగా ఎదురు చూస్తున్నాయి. తెలంగాణవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పదిలక్షల మందికి తక్కువ కాకుండా సభకు తరలించేందుకు బిఆర్ ఎస్ కార్యకర్తలు నిర్విరామంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికే ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ, బొట్టుపెట్టి మరీ వరంగల్ సభకు రావాలంటూ ఆహ్వానిస్తున్నారు. 1213 ఎకరాల్లో సభా ప్రాంగణం సిద్దం చేశారు. లక్షలాదిగా జనం హాజరైనప్పటికీ ఎవరెక్కడ కూర్చున్నా వేదికపై జరుగుతున్న వేడుకలు, కేసీఆర్ ప్రసంగం సభాప్రాంగణం మొత్తం క్లారిటీగా కనిపించే విధంగా ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. ఎండలు దంచికొడుతున్న వేళ సభా ప్రాంగణం మొత్తం చల్లటి వాతావరణం ఉండేలా టెంట్లు, కూలర్లతోపాటు అత్యాధునిక టెక్నాలజీని వాడిని ఎండవేడి నుంచి కార్యకర్తలకు రక్షణ కల్పించేలా సర్వం సిద్దం చేశారు. ఇదిలా ఉంటే ఉ దయం నుంచి సాయంత్రం వరకూ వేడుకలు జరిగే అవకాశం ఉండటంతో ఎండ వేడిని తట్టుకునేందుకు 10లక్షల మజ్జిగ ప్యాకెట్లు పంచేందేందుకు ఏర్పాట్లు చేశారు. తాగునీటికి సమస్య లేకుండా ఏకంగా 10లక్షల వాటర్ బాటిల్స్ తెప్పించారు. ఇంకా అవసరమైతే వాటర్ బాటిల్స్ తెచ్చేందుకు గులాబీ టీమ్ సిద్దమైంది. బీఆర్ఎస్ రజతోత్సవం కోసం తెలంగాణ నలుమూలల నుంచి వేలాదిగా వాహానాలు తరలి వస్తాయి అందుకే పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఏకంగా పార్కింగ్ కోసం వెయ్యి ఎకరాలు కేటాయించారు. వాహనాలు పార్కింగ్ చేసుకుని, నేరుగా సభాప్రాంగణం వద్దకు చేరుకునేలా, తొక్కిసలాటకు అవకాశం లేకుండా భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. ఒకేసారి వేదికపై 500 మంది బీఆర్ ఎస్ నాయకులు కూర్చునేలా అత్యంత భారీ ఏర్పాట్లు సిద్దం చేశారు. కేసీఆర్, కేటీఆర్‌లతో సెల్ఫీలు దిగే ముచ్చట తీర్చేందుకు ప్రత్యేకంగా సభా ప్రాంగణంలో సెల్ఫీ బోర్డులు ఏర్పాటు చేశారు. విద్యుత్ కోతల ప్రభావం ఈ ప్రభుత్వంలో ఎక్కువగా ఉందని, తమకు విద్యుత్ సరఫరా పై నమ్మకంలేదంటూ ఏకంగా 200 జనరేటర్లను సిద్దం చేశారు. అనారోగ్య సమస్యలు, వడదెబ్బ వంటివి తలెత్తినప్పుడు వెంటనే వైద్య సదుపాయం అందించేందు 100కి పైగా వైద్య బృందాలను సభప్రారంగణంలో అందుబాటులో ఉంచారు. అత్యవసర సమయంలో వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించేందకు 20 అంబులెన్స్ లు సైతం ఏర్పాటు చేశారు. తాత్కాలిక టాయిలెట్స్, సభకు వచ్చేవారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునేందుకు 2వేలమంది వాలంటీర్లను అందుబాటులో ఉంచారు. ఇలా చెప్పుకుంటే పోతే బీఆర్ ఎస్ రజతోత్సవాన్ని ఓ మహా?జాతరలా జరిపేందుకు గులాబీ దళం సన్నద్ధమైంది.

# ప్రధాన న్యాయమూర్తికి మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

(ఆకాంక్ష న్యూస్)



మందమర్రి, ఏప్రిల్ 24 : జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎస్.శ్రీవాణి నియమి తులై బాధ్యత స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మర్యాదపూర్వకంగా కలిసి పుష్పకూర్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్, ఏ.ఎస్పీ భైంసా, రాజేష్ మీన, ఏ.ఎస్పీ నిర్మల్, నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు నిర్మల్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మతిలేని మతోన్మాదుల పీచ మనచాలి

## - బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

(ఆకాంక్ష న్యూస్)



మందమర్రి, ఏప్రిల్ 24 : జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం యాత్రికులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి వారి మరణానికి కారకులైన మతి లేని పనిచేసిన మతోన్మాదుల పీచ మనచాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్పి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పహల్గాం మృతుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశ నిఘా వ్యవస్థలను పటిష్టం చేసి, భద్రత సలహాదారులను మార్చాలని సూచించారు. అదేవిధంగా ఈ ఘటనకు కారకులైన ముష్కరులు ప్రపంచంలో ఏ మూలన దాక్కున్న అంతమొందించాలని, మతోన్మాదులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అనగదొక్కాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, నాయకులు ఐలేని రాజు లు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం

**- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : భూభారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం లభిస్తుందని, ప్రతి గ్రామంలో పరిపాలన అధికారిని ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ వారు ఏర్పాటు చేసిన "భూ భారతి – ఆర్.ఓ.ఆర్" చట్టం పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ అధికారులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్,రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,సిరిసిల్ల ఆసిఫాబాద్ ,జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ సునీత, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు రైతులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులైన ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలి



బాపట్ల, (ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 24 : ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులైన ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా బృందం గురువారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బృందం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించింది. సమాజంలో దారిద్ర్యరేక దిగువన ఉన్నఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం గూడు కల్పించడం సంతోషదాయకమని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక స్తోమత లేక చాలామంది అర్ధాంతరంగా గృహ నిర్మాణాలను నిలిపివేసిన విషయాలను బృందంతో కలెక్టర్ చర్చించారు. అత్యంత నిరుపేదలకు ప్రభుత్వం సహాయ అందిస్తున్నప్పటికీ డబ్బులు లేక కొందరు అర్ధాంతరంగా నిర్మాణ పనులను నిలిపివేశారని వివరించారు. అలాంటి నిరుపేదలకు మీ వంతు ప్రోత్సాహం అందించాలని కోరారు. అత్యంత నిరుపేదలైన ఎస్టీల గృహ నిర్మాణాలకు మా సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా డైరెక్టర్ జస్టిన్ జెబాకుమార్ తెలిపారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థల సహకారంతో ఎస్టీలకు సహాయం చేయాలని మా సంస్థ నిర్ణయం తీసుకుందని వివరించారు. ఎస్టీ కాలనీలలో గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని తూర్పు లేఅవుట్‌ను కలెక్టర్ తో పాటు బృందం సభ్యులు సందర్శించారు. ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వై.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చర్యకు ప్రతి చర్య తీసుకుంటాం

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు**

శ్రీకాకుళం, (ఆకాంక్ష న్యూస్) : జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకుల పై ఉగ్రవాదులు జరిపిన దాడులు పిరికి పంద చర్యగా దేశావ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్ కు చెందినఇద్దరు పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం హృదయావిధారకమని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు వ్యాఖ్యానించారు.

# మే నెల 10 వ తేదీన జాతీయ లోకదాలత్ ను విజయవంతంగా నిర్వహించాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి గోపి**






(ఆకాంక్ష న్యూస్) : మచిలీపట్నం ఏప్రిల్ 24:జిల్లాలో వచ్చే మే నెల 10 వ తేదీన జాతీయ లోకదాలత్ ను విజయవంతంగా నిర్వహించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కక్షిదారులు అందరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి గోపి కోరారు. నగరంలోని న్యాయస్థానాల సముదాయంలో గల న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ అధికారులు కక్షిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాజీమార్గమే రాజమార్గం అన్నారు. తాను విజయనగరం విశాఖపట్నంలో పనిచేసినప్పుడు లోక్ అదాలత్ ను ఎంతో అద్భుతంగా నిర్వహించామన్నారు. అదే తరహాలో కొత్త వరవడితో జిల్లాలో నిర్వహించి జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు పోలీసు అధికారులు న్యాయవాదులు బీమా కంపెనీలు, విద్యుత్తు బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వ శాఖలు అందరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని సర్కిల్ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన కోర్టు కేసులను ఎవరిని ఇబ్బంది పెట్టకుండా పర్యవేక్షించాలన్నారు. ఆ విధంగా చేయడం వలన సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇందుకోసం అందరూ సన్నద్ధం కావాలని సూచించారు. లోక్ అదాలత్ ఒక రోజుతో ముగిసిపోయే ప్రక్రియకాదని క్రమం తప్పకుండా న్యాయవ్యవస్థతో పాటు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమాంతరమైన వ్యవస్థగా మారుతూ ఉందన్నారు.లోక్ అదాలత్ సమయంలో వీలైనన్ని ఎక్కువ కోర్టు కేసులు పరిష్కారం అయ్యేందుకు న్యాయమూర్తులతో పాటు పోలీసులు న్యాయవాదులు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. న్యాయవాదులకు తెలిసే రాజీ జరగాలన్నారు. అదనపు ఎస్పీ వివి నాయుడు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి సూచించిన విధంగా జిల్లాలోని 2450 కేసులను పర్యవేక్షించి స్టేషన్ల వారీగా సర్కిల్ కమిటీలను ఏర్పాటు చేసి పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య, 6 వ, 9 వ జిల్లా అదనపు న్యాయమూర్తులు పాండురంగారెడ్డి, సుజాత, కే.ఆర్.ఆర్.సి. ఎస్.డి.సి శ్రీదేవి, మచిలీపట్నం డిఎస్పి సిహెచ్ రాజా తదితర అధికారులు న్యాయవాదులు, అనధికారులు పాల్గొన్నారు.


# ట్రినిటి విద్యా సంస్థకు తిరుగెక్కడ...ఫలితాల్లో రారాజు

**- సాధారణ ఫీజులతో అసాధారణ ఫలితాలు సాధించడం ట్రినిటి విద్యా సంస్థ సొంతం..!**

ఒంగోలు, (ఆకాంక్ష న్యూస్) : శ్రమయేవ జయతే .. అను సూక్తికి కట్టుబడి ఎందరో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చి దిద్ది వారి భవిష్యత్‌కు బంగారు బాట వేస్తున్న కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కొప్పోలు సురేష్ , ప్రధానో పాధ్యాయురాలు గాయిత్రిసురేష్ కృషి సర్వత్రా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది. ట్రినిటి హౌస్కూల్ నందు 60 మంది విద్యార్థులతో మొదలు పెట్టి నేడు 500లకు పైగా విద్యార్థులు ఇక్కడ ఉన్నారంటే ఏమేర ఇక్కడ విద్యాబోధన నెలకొందో అవగతం అవుతుంది. ఆదాయం కన్నా విద్యార్థుల భవిష్యత్తే మిన్న అనే లక్ష్యంతో కరస్పాండెంట్ సెక్రటరి కృషి చేస్తున్న తీరు వారి విద్యావిధానం హ్యాట్సాఫ్ అనిపించుకుం టున్నాయి. పైగా సాధారణ ఫీజులతో అన్ని వసతులను విద్యార్థులకు కల్పిస్తూ చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం నడుమ ఇక్కడ విద్యాబోధన జరుగుతుంది. ఇంతటి పోటీలో కూడా ట్రినిటిహైస్కూల్ నిలబడిందంటే ఇక్కడ ఎటువంటి తీరులో విద్యాబోధన ఉందో తల్లిదండ్రులకు కరస్పాండెంట్ కొప్పోలు సురేష్ హెచ్ఎం గాయిత్రిసురేష్ లపై ఎంత నమ్మకం ఉందో ఇట్లే అవగతం అవుతుంది. 10వ తరగతిలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఫలితాల్లో రారాజుగా నిలుస్తుంది. ఈ ఏడాది కూడా నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించి హ్యాట్సాఫ్ అనిపించుకుంటుంది. కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఫలితాల్లో రారాజుగా కొనసాగుతూ హ్యాట్సాఫ్ అనిపించుకుంటుంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కొప్పోలు సురేష్ ఆంధ్రకలం ప్రతినిధితో మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా తమ విద్యాసంస్థకు తమ పై నమ్మకంతో వెన్నంటి నిలిచి ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సాహం, సహకారాన్ని ఎన్నంటికి మరిచిపోలేనని వారికి సదా కృతజ్ఞతలని కరస్పాండెంట్ కొప్పోలు సురేష్ పేర్కొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, (ఆకాంక్ష న్యూస్):ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), ఉన్నారు.

# ఉగ్ర దాడి అమానుషం


**- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**

గుంటూరు,(ఆకాంక్ష న్యూస్) :పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రమూకలు దాడి చేసి 26 మందిని అమానుషంగా కాల్చి చంపడాన్ని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజకీ యాలకు అతీతంగా దేశ సమగ్రతను కాపాడడానికి భారతీయులందరూ ఐక్యంగా ఉగ్రవాదం అంతమయ్యే వరకు ఉద్యమించాలన్నారు. జమ్ము కాశ్మీర్ లో అత్యధిక ఆదాయం టూరిజం ద్వారా వస్తుందని ,ఇలాంటి అమానుషమైన ఉగ్రదాడులతో టూరిజం పతనమవుతుం దన్నారు. 2024 సంవత్సరంలో దాదాపు 20 లక్షల కు పైగా యాత్రికులు జమ్మూ కాశ్మీర్ ను సందర్శించడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ భారతదేశానికి మద్దతు పలకడం అభినందనీయమన్నారు. ఉగ్రవాదుల ఉగ్ర దాడి మానత్వానికే మచ్చగా మిగిల్చిందని తెలిపారు. సయ్యద్ అదిల్ హుస్సేన్ షా ఉగ్రవాదుల దాడి నుండి యాత్రికులను రక్షించడానికి తీవ్రంగా కృషి చేసి తన ప్రాణాలను అర్పించడాన్నీ భారతీయులు మరువ లేరన్నారు. టెర్రరిస్ట్ ల నుండి తుపాకీని లాక్కుని యాత్రికులను రక్షించడానికి చేసిన ప్రయత్నాన్ని భారత ప్రజలు మతాలకు అతీతంగా స్వాగతించాలన్నారు. 29 సంవత్సరాలు గల సయ్యద్ అదిల్ హుస్సేన్ షా యాత్రికులకు తన గుర్రం ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ కుటుంబానికి జీవన ఆధారంగా ఉన్న సయ్యద్ అదిల్ హుస్సేన్ షాను నిజమైన హీరోగా భావించాలన్నారు. ముస్లింల సహాయంతోనే అనేకమంది రక్షించబడ్డారని ముస్లిం వ్యాపారస్తుల సహకారంతో తమ ప్రాణాలను కాపాడుకోగలిగామని యాత్రికులు తెలిపారన్నారు. ఉగ్రవాదుల దాడికి నిరసనగా ముస్లిం వ్యాపారస్తులందరూ స్వచ్ఛందంగా బంద్ పాటించారన్నారు .ఉగ్రవాదుల దుర్మార్గపు దాడులను మతాలకు అన్వయింప చేయరాదని రాజకీయ పార్టీలకు జనచైతన్య వేదిక విజ్ఞప్తి చేస్తుంది.



# ఎ.ఎన్.ఆర్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ఇంగ్లీషు భాషా దినోత్సవము వేడుకలు

(ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 24 (గుడివాడ):స్పోకెన్ ఇంగ్లీష్ తో ఉపాధికి గ్యారెంటీఅంతర్జాతీయ ఇంగ్లీష్ భాషా దినోత్సవము సందర్భముగా స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.జె.స్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ డిగ్రీతో పాటుగా స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడము ద్వారా ఉపాధికి గ్యారెంటీ లభిస్తుందని తద్వారా విదేశాలలో ఉన్నతమైన ఉద్యోగఅవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ అధ్యక్షులు ఎల్.ఆర్.కే.ప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు కె.యస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఇంగ్లీషు అధ్యాపకులు, సి.హెచ్.ప్రకాష్, ఎ.సూకీలా మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరణ నిరసన

జగ్గయ్యపేట, ఏప్రిల్ 24, (ఆకాంక్ష న్యూస్): జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ వద్ద ఉగ్రవాదుల క్రూర అమానుష దాడిని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా న్యాయవాదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదుల్ని ఉక్కుపాదంతో అణిచి వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, దాసరి నాగేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, శ్యామల నరసింహా రెడ్డి,గోనెల వెంకటేశ్వర్లు, వంగల నరసింహారావు, రావూరి ప్రసాద్, యం.ఆంజనేయులు, ఉమామహేశ్వర మనోహరరావ్,కె.ప్రతాప రెడ్డి, చిన్న గాంధీ, ఓర్సు గురువులురాజు. అంకమ రాజు, దాసరి కృష్ణ, మహంతి తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం ప్యాకేజీలపై పర్యాటకులకు అవగాహన కల్పించాలి

ఎన్‌టీఆర్ జిల్లా, ఏప్రిల్ 24 : ఎన్‌టీఆర్ జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో పర్యాటకులకు మధురానుభూతి మిగిల్చేలా రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలపై పర్యాటకులకు అవగాహన కల్పించాలని, ఇందుకు సంబంధించి కరపత్రాలను ఆకర్షణీయంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. టూరిజం ప్యాకేజీపై పర్యాటక, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) అధికారులతో పాటు వివిద భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీల వివరాలతో రూపొందించిన కరపత్రాలను పరిశీలించారు. ప్యాకేజీల కింద సందర్శనకు వీలయ్యే ప్రాంతాలు, ప్యాకేజీల ధరలు, పర్యాటకులకు కల్పించే వివిధ సౌకర్యాలు తదితర వివరాలతో రూపొందించిన కరపత్రాల్లో చేయాల్సిన మార్పులు, చేర్పులపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెూటళ్లు, ట్రావెల్ తదితర విభాగాల అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి రూపొందించిన పర్యాటక ప్యాకేజీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. ఇందుకు అవసరమైన ప్రచార సామగ్రిని సిద్ధం చేయాలన్నారు. చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల విశిష్టతను పర్యాటకులకు వివరించేందుకు వీలుగా గైడ్లను గుర్తించాలని, త్వరితగతిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏపీటీడీసీ-సీఆర్‌వో సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి ఫలితాలలో గుడివాడ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



(ఆకాంక్ష న్యూస్)మార్చి 24, గుడివాడ : గుడివాడ శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ ఎస్.విజయభాస్కర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుభి మోగించారని, 2024 - 2025 విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.సి బోర్డు ఫలితాలలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అగ్రగామిగా నిలిచిందని , పదవ తరగతి విద్యార్థులు మొత్తం 82 మంది కాగా అందులో షేక్ .అమీరున్నీసా 594 మార్కులతో ప్రథమ స్థానం సాధించిందని , ఎనిమిది మంది విద్యార్థులు 580 పైగా మార్కులు సాధించారని , అలాగే 38 మంది విద్యార్థులు 500 కి పైగా మార్కులు సాధించారని ఆయన తెలియజేశారు. తమ విద్యార్థులందరూ ఎంతో పట్టుదల, క్రమశిక్షణతో చదివి వారి యొక్క తల్లిదండ్రుల నమ్మకానికి, ఉపాధ్యాయుల నిర్విరామ కృషికి తగిన ఫలితాన్ని పొందారని అభినందించారు. స్కూల్ టాపర్ గా నిలిచిన షేక్ .అమీరున్నీసాకు శాలువ మరియు పూల బుకేటను ఇచ్చి అభినందించారు. డీన్.త్రినాద్ బాబు , సి.బ్యాచ్ ఇంచార్జ్ కోటేశ్వరరావు , పదవ తరగతి ఇంచార్జ్: మెషయ్యలు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇంతటి విజయానికి కారకులైన తల్లిదండ్రులకు , మరియు ఉపాధ్యాయులను జోనల్ కో ఆర్డినేటర్ అశోక్, ఆర్.ఐ ధీరేంద్ర , ఏ.జీ.ఎం మురళీకృష్ణ అభినందించారు.

# గానుగపాడు లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




తిరువూరు,ఏప్రిల్ 24, (ఆకాంక్ష న్యూస్) :తిరువూరు మండలం గానుగపాడు గ్రామ పంచాయతిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణవేణి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించి తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫణి గోపాల్,వార్డు సభ్యులు,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాశ్మీర్ లోయలో మరణించిన భారత పౌరులకి,గాయపడిన ప్రజలకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ తో నిరసన చేసిన కృష్ణ మిల్క్ జిల్లా ట్రస్ట్ సభ్యులు



తిరువూరు, ఏప్రిల్ 24, (ఆకాంక్ష న్యూస్) తిరువూరు క్లస్టర్ పరిధిలోని లక్ష్మీపురం ఆఫీసు నందు జిల్లా ట్రస్ట్ సభ్యులు పలనాటి సత్యనారాయణ, మేనేజర్ టి సాంబశివమూర్తి ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు,విద్యార్థులు తో కాశ్మీర్ లోయలో మరణించిన భారత పౌరులకి,గాయపడిన ప్రజలకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ,శాంతి శిహనంగా సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా మేజర్ మాట్లాడుతూ కాశ్మీరు లోయలో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు,ఉగ్రవాదులు చేసిన ఈ నరమేధాన్ని పిరికిపంద చర్యగా పేర్కొంటున్నాను,కాశ్మీరులోని పహల్గాం లో అక్రమంగా చొచ్చుకు వచ్చిన ఉగ్రవాదులు దాదాపు 26 మందిని అతికిరాతకంగా చంపటం అత్యంత హేయమైన చర్య అని,ఈదుచర్య మన పక్కనున్న దాయాది దేశానిదే నని భారత్ ప్రతిష్టను ప్రశాంతతను అభివృద్ధిని గొప్పతనాన్నివారు జీర్ణించుకోలేకపోతున్నారని,తద్వారా చనిపోయిన మృతుల కుటుంబాలకు ఈ చర్య ఓదార్పునిస్తుందని ఆయన తెలిపారు.పచ్చని కొండల్లో నెత్తుటీ ఎర్లు పారించిన ఈ చర్యను ఖండిస్తున్నాం.ఇలాంటి దుశ్చర్యలను ప్రతి భారత పౌరుడు తిప్పికొట్టాలని ఈ దుష్ట చర్యలకు పాల్పడిన దాయాది దేశం ప్రపంచ ఉగ్రముకలకు కేంద్రబిందువైందని ప్రపంచంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా మూలాలు పాకిస్తాన్లోనే వెలువడుతున్నాయని ప్రపంచశాంతికి ఈ దేశం విఘాతంగా మారాయని ఇలాంటి దేశానికి తగిన బుద్ధి చెప్పాలని మరల సర్జికల్ ట్రైక్ చేసి ఉగ్రమూఖలను తుది ముట్టించాలని భారత ప్రభుత్వానికి విన్నవించారు ఉగ్రదాడిలో వీరమరణం పొందిన మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.



# 10 వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన మాంటిస్సోరి విద్యార్థిని చామర్తి శారద వీణకు అభినందనలు

(ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 24,(గుడివాడ):పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులు గాను అత్యధికంగా 585 మార్కులు తెచ్చుకుని గుడివాడ మండలం మొదటి స్థానం ( ఫస్ట్) "గా నిలిచిన మాంటిస్సోరి విద్యార్థిని చామర్తి శారద వీణ,ఈ సందర్భంగా మాంటిస్సోరి పాఠశాల ప్రెసిడెంట్ వి.లక్ష్మీ కరస్పాండెంట్ పి .వి. వి .రమా దుర్గ, విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు . పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానంలో 581 మార్కులతో కె. శ్రీలక్ష్మి మరియు డి. మోహన్ రావు నిలిచారు .ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మావతి మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శుభాశీస్సులు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ది రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు పి.ఏ.సీ.రామసామి రాజా 131వ జయంతి, భారీ ర్యాలీ

## - పాల్గొన్న ఎంఎల్ఏ తాతయ్య

జగ్గయ్యపేట, ఏప్రిల్ 24,(ఆకాంక్ష న్యూస్): జగ్గయ్యపేట మండలం ధర్మవరప్పాడు తండా వద్ద గల ది రాంకో సిమెంట్ లిమిటెడ్ కర్మాగారం వ్యవస్థాపకులు పి. ఏ. సి.రామసామి రాజా వారి 131వ జయంతి ఉత్సవాలను యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంకో ఫ్యాక్టరీ నుంచి జగ్గయ్యపేట పట్టణం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పేదలకు దుస్తులు అందజేశారు. ఈ ఉత్సవాలలో స్థానిక శాసనసభ్యులు ఎపి ప్యాక్ సభ్యులు మరియు టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, వీరి సోదరులు శ్రీరాం చిన్నబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, మరియు రాంకో ఫ్యాక్టరీ యాజమాన్యం, ఫ్యాక్టరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయాలి

## – వారిటపట్ల కనికరం చూపడంలో అర్థం లేదు
## – అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని వదలకూడదు
## – మధుసూధనరావు కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఓదార్పు





(ఆకాంక్ష న్యూస్)

నెల్లూరు, ఏప్రిల్24 : ఉగ్రవాదుల ఏరివేతలో కనికరం ఉండరాదని, వారిని క్షమించరాదని డిప్యూటి సిం పవన్ కళ్యాణ్ అన్నారు. వారికిమతం, మానవత్వం లేదన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే నిర్దాక్షిణ్యంగా ఏరేయాలి, మనకి కనికరం ఎక్కువైపోయింది అని అన్నారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. శుక్రవారం వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారాయత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పహల్గాం ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.



# కాశ్మీర్‌లో పర్యాటకంపై తీవ్ర దెబ్బ

## ఉగ్రదాడితో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు

(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, ఏప్రిల్24 : పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది.

పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు. వారి దగ్గర వివిధ పనులు చేస్తూ పలువురు కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఉగ్రవాదుల దాడితో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. పర్యాటకులంతా పహల్గాం నుంచి తిరిగి వెళ్లిపోయారు. పలువురు స్థానికులు కూడా సురక్షిత ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. దాంతో అక్కడి దుకాణాలు, హోటళ్లు మూతపడ్డాయి. దాంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము బతికేదెలా అని వారు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితి తమకు గతంలో ఎన్నడూ ఎదురుకాలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, గత మంగళవారం మధ్యాహ్నం ఐదుగురు ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా నరమేధం సృష్టించారు. విహారయాత్రకు వచ్చిన మహిళలు, పిల్లలను విడిచిపెట్టి పురుషులను కాల్చిచంపారు. అనంతరం తాపీగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# ధాన్యం కొనుగోళ్లలో తిరకాసులు

## – రైతులను నిండా ముంచుతున్న మిల్లర్లు

(ఆకాంక్ష న్యూస్)

ఖమ్మం, ఏప్రిల్24 : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల తరుగు విషయంలో కొందరు మిల్లర్లు వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారుతుంది. రైతుల నుంచి ధాన్యం సేకరణ సమయంలో ఎలాంటి తరుగు తీయొద్దని మంత్రులు, కలెక్టర్‌తో సహా అధికారులు స్పష్టంగా చెబుతున్నా మిల్లర్లు పట్టించుకోవడం లేదు. రెండు, మూడు రోజులుగా క్వింటాకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తేనే ధాన్యం కొనుగోలు చేస్తామని, మిల్లు దగ్గరకు లోడ్ వచ్చినా తరుగు తీస్తేనే అన్‌లోడ్ చేసుకునేందుకు ఒప్పుకుంటామని మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా మిల్లర్లకు భయం కలగడం లేదు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సీజన్ లో 1.85 లక్షల టన్నుల సన్న ధాన్యం, 73 వేల టన్నుల దొడ్డు రకం ధాన్యం కలిపి మొత్తం 2.58 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 1,317 మంది రైతుల నుంచి రూ. 24.66 కోట్ల విలువైన 10,628.760 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 8,900 టన్నుల సన్న రకం ధాన్యం కాగా, మిగతాది దొడ్డు రకం ధాన్యమని అధికారులు చెబుతున్నారు. రైస్ మిల్లుల దగ్గర, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు లేకుండా పర్యవేక్షణ జరుపుతున్నామని ఒకవైపు ఆఫీసర్లు చెబుతున్నా, తరుగు తీస్తేనే కాంటాలు వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించేందుకు సరైన సమయంలో లారీలు అందుబాటులో ఉండడం లేదు. మరికొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు అందుబాటులో లేని కారణంగా ఇప్పటి వరకు కాంటాలు ప్రారంభం కాలేదు. కారేపల్లి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో మాదారం, సొసైటీ- ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి, సీతారాంపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేశారు. విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి



కొందరు రైతులు మూడు రోజుల కిందనే ధాన్యం తీసుకొచ్చారు. బస్తాలు లేకపోవడంతో నిర్వాహకులు కొనుగోలు ప్రారంభించలేదు. కారేపల్లి సొసైటీ- సిబ్బంది 20 రోజుల కిందనే జిల్లా సివిల్ స్లపై అధికారికి బస్తాలు కావాలని ఇండెంట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు బస్తాలు రాలేదు. గన్నీ బస్తాల కొరతతో కొనుగోలు ప్రారంభించకపోవడంతో కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇకపోతే కొనుగోలు కేంద్రాల్లో తరుగు విషయంలో మిల్లర్లు ఇబ్బంది పెడుతుండడంతో బాధిత రైతులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మిల్లర్లు కూడా తమ పరిస్థితిని సమర్థించుకుంటున్నారు. తాము క్వింటాకు 67 కిలోల బియ్యాన్ని లేవీగా ఇవ్వాల్సి ఉంటుందని, ఈ సీజన్ లో పండిన ధాన్యాన్ని మర ఆడిస్తే 60 కిలోలు మాత్రం బియ్యం వస్తున్నాయని చెబుతున్నారు. ఎక్కువ వేడి కారణంగా బియ్యం నూకగా మారడంతో తాము నష్టపోతున్నామని, ధాన్యం తరుగు తీస్తేనే తమకు గిట్టుబాటు- అవుతుందని అంటున్నారు. ఒకవైపు అకాల వర్షాలతో ఎప్పుడు వాన కురుస్తుందోనన్న భయం ఉండగా, కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించకపోవడంతో వాటిపై పట్టాలు కప్పి అక్కడే నిల్వ ఉంచారు.

# వేసవిలో చేపల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలి

## – జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ అవినాష్

(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, ఏప్రిల్ 24 : వేసవి వాతావరణ పరిస్థితులలో చేపల పెంపకంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు చేపల పెంపకాన్ని ప్రభావితం చేస్తాయని, జలాశయాలలో నీటి మట్టము క్రమేపి తగ్గుతుందని, ఈ విషయమై మత్స్యకారుల సంఘాలు, సభ్యులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. సంఘం పరిధిలో చెరువులు, కుంటలలో నీటి మట్టం తగ్గిన ఎడల త్వరగా చేపలు పట్టుకోవాలని, 2024-25 సంవత్సరానికి గాను లీసు (చెరువు రకం) చెల్లించి చేపలు పట్టుబడి చేయాలని తెలిపారు.

జిల్లాలో అధికంగా వర్షాధార చెరువులు, కుంటలు ఉన్నాయని, చెరువులోని నీటి నాణ్యత, లోతు, విస్తీర్ణం, చేపల కదలికలు ప్రతి రోజు గమనించాలని, కొన్ని చేపలను పట్టి పెరుగుదల, రంగు, తోక, రెక్కల స్వభావము ఇతర లక్షణాలను పరిశీలించాలని, తేడా ఉన్నట్లయితే మత్స్యశాఖ అధికారి సలహాలు, సూచనలు తీసుకొని నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టి ఆర్థిక నష్టాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఉదయం సమయంలో చెరువు పైభాగంలో చేపలు నోరు తెరుచుకొని తిరుగుతుంటే ప్రాణవాయువు కొరత ఉందని తెలుసుకొని చెరువులో నీరు పెట్టడం, పెద్దగా పెరిగిన చేపలను పట్టి విక్రయించాలని, తద్వారా చేపల సాంద్రత తగ్గడం వలన ప్రాణవాయువు కొరతను అధిగమించవచ్చని తెలిపారు. చెరువులో నీటి నాణ్యత తగ్గినప్పుడు సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల వరకు చల్లడంతో నాణ్యతతో పాటు ప్రాణవాయువు శాతం పెరిగి ఉదని సూచిక అదుపులో ఉంటుందని తెలిపారు. చెరువులో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, లేకపోతే రాత్రి సమయంలో అవి విడుదల చేసే కార్బన్-డై-ఆక్సైడ్ కారణంగా ప్రాణవాయువు కొరత ఏర్పడి చేపలు చనిపోయే ప్రమాదం ఉంటుందని, ఈ సందర్భంలో విషం కలిపారనే అపోహలను నమ్మకుండా నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. వ్యాధితో చేపలు చనిపోయిన వెంటనే వాటిని నీటి నుండి తొలగించి చెరువుకు దూరంగా కాల్చివేయాలని, భూమిలో పూడ్చి వేయాలని, వెంటనే సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల మోతాదులో చల్లాలని, ఇంకా అదుపులోకి రాకుంటే నీటి నాణ్యత పెంచే రసాయనాలు బికెసి (బెంజాల్ కొలియం క్లోరైడ్)ను ఒక హెక్టార్ కు ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి చెరువులో చల్లాలని, అయినప్పటికీ మార్పు లేకపోతే ఆంటీ బయోటిక్ మందులను సూచించిన మోతాదులో మేతతో పాటు కలిపి ఇవ్వాలని తెలిపారు. నీటిలో ప్రాణవాయువు పెంపొందించేందుకు చెరువులోని నీటిని మోటార్ల ద్వారా రీసైక్లింగ్ చేసుకున్న ఎడల విష వాయువులు తగ్గి ప్రాణవాయువు శాతం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మత్స్యశాఖ సంఘం పరిధిలోని 368 చెరువులు, కుంటలలో చేపల రక్షణకు సూచనలు పాటించి రాబడి పొందాలని తెలిపారు.

# బాలుడి కిడ్నాప్ - గంటలోనే ఛేదించిన పోలీసులు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 24 : పాతబస్తీ చంద్రాయణగుట్ట ప్రాంతంలో ఓ చిన్నారి కిడ్నాప్ కలకలం రేపింది. అయితే, ఈ సంఘటనలో పోలీసులు వేగంగా స్పందించడంతో గంటలోనే బాలుడిని రక్షించి, కిడ్నాపర్లను పట్టు-కోవడం విశేషం. ఇందుకు సంబంధించిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఒక బాలుడిని అతని బాబాయి సాదిక్ దగ్గరకు తీసుకెళ్లారు. సాదిక్ బాలుడిని ఓ వైన్ షాప్ కు తీసుకెళ్లాడు. అక్కడ మద్యం సేవించిన సాదిక్ స్పృహ కోల్పోయి రోడ్డు పక్కనే పడిపోయాడు. ఈ సమయంలో బాలుడు ఒంటరిగా ఉన్నదాన్ని గమనించిన ఒక కిడ్నాప్ ముఠా పిల్లాడిని ఎత్తుకెళ్లింది. బాలుడు కనిపించకపోవడంతో వెంటనే ఆ బాలుడి బాబాయి, తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి సీసీకెమెరా ఫుటేజ్ ద్వారా విచారణ ప్రారంభించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు త్వరిత చర్యలు తీసుకుని గంటలోనే బాలుడిని కిడ్నాప్ చేసిన ముఠాను పట్టుకున్నారు. ఈ ఘటనలో పోలీసులు చూపిన స్పందనకు ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నారుల భద్రతపై పెద్దల బాధ్యత ఎంత ముఖ్యమో ఈ సంఘటన మరొకసారి గుర్తు చేసింది.

# హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

## నిఘా హెచ్చరికలతో భద్రత కట్టుదిట్టం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్24 : కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. నిఘా హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు- చేస్తున్నారు. భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీ-లకు 140 దేశాల నుంచి కం-టె-స్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్‌ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేయనున్నారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేసిన సందర్భంగా డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటికే -టె-ర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇం-టె-లిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్టు- తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాలను గురువారం (ఏప్రిల్ 24) రాత్రి నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీ సహా అనుమానిత ప్రాంతాల్లో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు.

# భారత్‌తో మేమూ కటీఫ్

## – ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం – సైన్యం అందుకు సన్నద్ధంగా ఉంది – ప్రకటించిన ఇస్లామాబాద్

(ఆకాంక్ష న్యూస్)

ఇస్లామాబాద్, ఏప్రిల్ 24 : భారత్‌తో పూర్తిగా తెగదెంపులు చేసుకుంటున్నట్టు పాకిస్తాన్ నేషనల్ సెక్యూరిటీ కమిటీ ప్రకటించింది. పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్తాన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఇండియాకు స్పష్టంగా చెప్పినా తమ దేశంపై చర్యలకు సిద్ధమవుతోందని తెలిపింది. తాము కూడా అంతే ధీటుగా సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైన్యం సిద్ధంగా ఉందని తెలిపింది. తక్షణం సైన్యానికి సెలవులు రద్దు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. వాఘాబార్డర్ మూసి వేస్తున్నట్టు తెలిపారు. వాణిజ్యపరమైన ఎగుమతులు, దిగుమతులు ఈ రెండు దేశాల మధ్య ఇకపై ఉండబోవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ లో ఉంటు-న్న భారతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని సూచించింది. యాత్రికులు, టూరిస్ట్ వీసాలపై వచ్చిన వారు వెంటనే వెళ్లి పోవాలని తెలిపింది. సింధూ నదిలో నీటి వాటాపై తాము ఐక్యరాజ్య సమితిలో సవాలు చేస్తామని స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రభుత్వ పక్షాన ఐదుగురు సభ్యులతో కమిటీ వేయనున్నట్టు తెలిపింది. అంతర్జాతీయ కోర్టులో ఎదుర్కోవాలని నిర్ణయించింది. బీఎల్‌ఏ ఉగ్రవాద సంస్థ కీలక నాయకులు భారత్ లోనే ఉన్నారని, కానీ ఎక్కడ ఉగ్రదాడి జరిగినా పాకిస్తాన్ ను నిందించడం ఫ్యాషన్ అయిపోయిందని ఫైర్ అయ్యింది. బీఎల్‌ఏ ఉగ్రవాదులు తమ వారిపై దాడి చేశారని తెలిపింది. ఉగ్రవాదులు భారత్ భూభాగంలో ఉండటం వల్ల తాము ఏమీ చేయలేకపోతున్నామని కమిటీ- తెలిపింది.

# సరిహద్దుల్లో భారత జవాన్‌ను బంధించిన పాక్

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : పహల్గాం ఉగ్రదాడి ఘటనతో భారత్ పాక్ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొ న్నాయి. భారత జవానును పాకిస్తాన్ బందీగా చేసుకుంది. భారత్, పాక్ సరిహద్దుల్లో బీఎస్‌ఎఫ్ జవాన్‌ను పాక్ బంధించిం ది. తమ భూభాగంలోకి ప్రవేశించాడని పాక్ ఆరోపించింది. బీఎస్‌ఎఫ్ కానిస్టేబుల్‌ను అక్రమంగా బంధించడంపై భారత్ మండిపడింది. బుధవారం ఫిరోజ్‌పూర్ బోర్డర్ దగ్గర 182వ బెటాలియన్‌కు చెందిన బీఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ పీకే సింగ్ ప్రమాదవశాత్తూ బోర్డర్ దాటాడు. పాకిస్తాన్ రేంజర్లు బీఎస్‌ఎఫ్ జవాన్ పీకే సింగ్‌ను బంధించారు. ఆ సమయంలో పీకే సింగ్ బీఎస్‌ఎఫ్ యూనిఫాం ధరించి సర్వీస్ రైఫిల్‌తో ఉన్నారు. సరిహ ద్దు అవతల పొలం పనులు చేసుకుంటు-న్న రైతులకు తోడుగా ఉన్న పీకే సింగ్ ఒక చెట్టు కింద నీడలో కూర్చుని ఉండగా పాక్ రేంజర్లు ఆయనను బంధించారు. పీకే సింగ్ నిర్బంధంపై సరిహద్దులోని భద్రతా దళాల మధ్య సమావేశం కొనసాగు తోంది. బీఎస్‌ఎఫ్ జవానును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని భారత్ స్పష్టం చేసింది. పహల్గాం ఘటన తర్వాత జరిగిన పరిణామాలతో భారత జవాను నిర్భంధం చర్చనీయాంశమైంది. ఏప్రిల్ 23న సాయంత్రం జవానును పాక్ నిర్బంధించింది.

# ఆరోగ్యం



## షుగర్ ఉన్న వారికి ఈ పువ్వు సంజీవని లాంటిది.. ఒక్కటి తింటే, చిటికెలో షుగర్ మటుమాయం!

ఇప్పుడు మెజారిటీ ప్రజలను ఇబ్బంది పెడుతున్న, చాలా మందికి నిద్రలేకుండా చేస్తున్న ఆరోగ్య సమస్య ఏదైనా ఉందంటే అది మధుమేహం. ఈ సమస్య కారణంగా చాలా మంది తమకు నచ్చినట్టుగా జీవించలేకపోతున్నారు. కోరుకున్న ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా చాలా ఎక్కువగా అల్లాడిపోతున్నారు. అలాగే ఎన్నో సమస్యలను అనుభవిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ సమస్య ఉన్న వ్యక్తులు మధుమేహాన్ని సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవన శైలి, వ్యాయామం, మంచి ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి బారి నుంచి మనం బయటపడొచ్చు. అయితే ఎవరైతే మధుమేహంతో బాధపడుతున్నారో వారికి అరటిపువ్వు దివ్య ఔషధంలా పని చేస్తుంది. ఈ పువ్వు తింటే మధుమేహం నుంచి తప్పించుకోవడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అసలు మధుమేహం ఉన్న వ్యక్తులకు ఈ అరటిపువ్వు ఏ విధంగా పని చేస్తుంది? దీనిని తినడం వలన ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మధుమేహం రోగులకు అరటిపువ్వు ఎలా పని చేస్తుందంటే.. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణ వివిధ పరిశోధనల ప్రకారం, అరటి పువ్వులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా 2011లో జరిగిన ఓ అధ్యయనంలో మధుమేహంతో బాధపడుతున్న ఎలుకలపై అరటి పువ్వుల ప్రభావాన్ని పరిశీలించారు. ఫలితంగా, ఈ ఎలుకల రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా తగ్గినట్టు కనుగొన్నారు. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది అరటిపువ్వులో ఉండే నూన్యత కలిగిన ఫైబర్, కొన్ని జవసక్రియాత్మక పదార్థాలు శరీరంలోని ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో షుగర్ పెరగకుండా ఉంటుందని పేర్కొంటున్నారు.

మానసిక ఒత్తిడి తగ్గింపు అరటి పువ్వుల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. మెగ్నీషియం సాధారణంగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలోనే అరటిపువ్వు తీసుకోవడం వలన అందులోని మెగ్నీషియం మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచుతుంది. తద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటుంది.

## ఘుమఘుమలాడే కాశ్మీరీ చికెన్ మసాలా..



చికెన్ వంటకాలంటే ఎవరికి ఇష్టముండదు చెప్పండి. ఇవి అద్భుతమైన రుచితో ఉంటాయి. చిన్న పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఇష్టపడి తినే ఈ వంటకాలు రకరకాల ప్రదేశాల్లో రకరకాలుగా వండుకుంటుంటారు. అందులో ఒకటే కాశ్మీరీ చికెన్ మసాలా. అబ్బా ఇది నెక్స్ట్ లెవెల్ రుచిగా ఉంటుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందులోని మసాలాలు ఈ కూరను మరింత రుచికరంగా.. అద్భుతంగా మారుస్తాయి. ఒక్క ముద్ద తింటే చాలు.. కడుపు ఫుల్లుగా ఉన్నా, ప్లేట్ కంచం మొత్తం నాకేస్తారు. కానీ దీనిని తినాలంటే రెస్టారెంట్‌కు వెళ్లలేని వారు ఇంట్లోనే చేసుకోవాలని అనుకుంటారు. కానీ వారికి ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఈ కాశ్మీరీ చికెన్ మసాలా ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది వివరించాము. పూర్తిగా చదివి మీరు మీ ఇంట్లో ట్రై చేయండి.

కాశ్మీరీ చికెన్ మసాలా తయారీకి కావాల్సిన పదార్థాలు: చికెన్ - 500 గ్రాములు జీడిపప్పు - 100 గ్రాములు ఎండుద్రాక్ష - 50 గ్రాములు పసుపు -½ టీస్పూన్ జీలకర్ర పొడి -½ టీస్పూన్ ధనియాల పొడి - 1 టీస్పూన్ గరం మసాలా -½ టీస్పూన్ కాశ్మీరీ మిర్చి పొడి - 1 టీస్పూన్ అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ టొమాటో (తరిగినది) - 1 నీరు - 1 కప్పు (అవసరానుసారం) నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి సరిపడా కొత్తిమీర - గార్నిష్ కోసం

కాశ్మీరీ చికెన్ మసాలా తయారీ విధానం: ఈ కాశ్మీరీ చికెన్ మసాలా తయారు చేసుకోవడానికి ముందు.. జీడిపప్పు, ఎండుద్రాక్షను కొద్దిసేపు నీళ్లలో నానబెట్టి, ఆ తరువాత మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ తీసుకొని.. అందులో పసుపు, జీలకర్ర పొడి, కాశ్మీరీ మిర్చిపొడి, ధనియాల పొడి, గరం మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, తగినంత ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఇందులో చికెన్ ముక్కలు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమం మొత్తాన్ని ఒక ముప్పై నిమిషాల పాటు మ్యారినేట్ చేసుకోవాలి. అంతే 30 మూత కప్పి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో నెయ్యి వేసుకోవాలి. నెయ్యి బాగా వేడెక్కిన తరువాత అందులో మ్యారినేట్ చేసుకున్న చికెన్ ముక్కలను వేసుకొని.. మీడియంగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ చికెన్ ముక్కలన్నిటినీ వేరే గిన్నెలో తీసుకోవాలి. ఆ తరువాత అదే కడాయిలో తరిగిన టమాటో ముక్కలను వేసుకోవాలి. అవి మెత్తబడేవరకు వాటిని వేయించుకోవాలి. ఇప్పుడు ఆ టొమాటోలు అరకప్పు నీళ్లు పోసుకొని రెండు నుంచి మూడు నిమిషాల పాటు మరిగించుకోవాలి. ఈ మిశ్రమంలో ముందుగా తయారు చేసుకొని పెట్టుకున్న జీడిపప్పు, ఎండుద్రాక్షల పేస్ట్ వేసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో వేపుకొని పక్కన పెట్టుకున్న ముక్కలను వేసుకొని మళ్ళీ పది నుంచి పదిహేను నిమిషాల పాటు మూతపెట్టుకొని బాగా మరిగించుకోవాలి. తరువాత సిమ్‌లో ఉడికించుకుంటే చికెన్‌కు మసాలా బాగా పట్టి, చికెన్ మరింత రుచికరంగా మారుతుంది. ఇప్పుడు అందులో కారం, రుచికి సరిపడా ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసుకొని కలుపుకొని కొంచెం నీళ్లు పోసుకొని కలుపుకోవాలి. ఇప్పుడు మూత తీసి, ఆ మసాలా మీద కొత్తిమీర చల్లుకుంటే ఎంతో రుచికరమైన కాశ్మీరీ చికెన్ మసాలా సిద్ధమైనట్లే. దీనిని రోటి, నాన్, జీరా రైస్‌తో తినొచ్చు. ఇది అద్భుతంగా ఉంటుంది.




## ఈ జ్యూస్ అమృతంతో సమానం..

### ప్రతిరోజూ తాగితే బాడీలో మిరాకిల్స్ జరగడం ఖాయం, అదేంటంటే?



ప్రస్తుతమున్న కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం అయిపోతుంది. మనం తింటున్న తిండి, మన జీవన విధానం వంటి అంశాలన్నీ మనపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దీని కారణంగా మనిషి చాలా తొందరగా అనారోగ్యానికి గురవుతున్నాడు. అలాగే మనిషి యొక్క ఆయుస్సు కూడా చాలా వరకు తగ్గిపోతుంది. బయట కెమికల్స్ కలిపిన కూల్ డ్రింక్స్ తాగడం, జ్యూస్‌లు తాగడం వంటి వాటి వలన చాలా వరకు ఆరోగ్యం పాడవుతుంది. అవి తాగడం వలన ఆరోగ్యానికి ప్రమాదమే అని తెలిసినా కొంతమంది ఏమీ చేయలేకపోతారు. అలాంటి వారు ఈ అంజీర్ జ్యూస్ తాగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఇది చాలా ప్రయోజనకరమైన జ్యూస్. ఇది ఆరోగ్యానికి చాలా అంటే చాలా మేలు చేస్తుంది. ఇందులో పుష్కలంగా పోషకాలు నిండి ఉంటాయి. అలాగే ప్రతిరోజూ దీనిని తీసుకునే అద్భుతమైన మిరాకిల్స్ జరుగుతాయి. అయితే ఈ స్టోరీలో ఆ జ్యూస్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

అంజీర్ జ్యూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు: పండిన అంజీర్ - 5 లేదా 6 చల్లటి పాలు - 1 కప్పు తేనె లేదా చక్కెర - 2-3 టేబుల్ స్పూన్లు ఐస్ ముక్కలు - కొద్దిగా యాలకుల పొడి - 1/4 టీస్పూన్ నానబెట్టిన బాదం లేదా జీడిపప్పు - 5-6.

తయారీ విధానం: అంజీర్ పండ్లను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేయండి.

బ్లెండర్‌లో అంజీర్ ముక్కలు, పాలు, తేనె (లేదా చక్కెర), యాలకుల పొడి, బాదం లేదా జీడిపప్పు వేసి మెత్తగా బ్లెండ్ చేయండి. చల్లటి ఐస్ ముక్కలు వేసి మరోసారి బ్లెండ్ చేయవచ్చు. గ్లాసులోకి వడకట్టకుండా లేదా వడకట్టి కూడా పోసుకోవచ్చు. వెంటనే తాగితే రుచి మరియు పోషక విలువ ఎక్కువగా ఉంటుంది.

చిట్కాలు: తీపి ఎక్కువగా కావాలంటే ఖర్జూరం లేదా మధుర ద్రాక్షతో బ్లెండ్ చేయవచ్చు. పెరుగుతో కలిపి తాగితే ఇది ఒక శక్తివంతమైన ప్రొబయోటిక్ డ్రింక్‌గా మారుతుంది. వేసవిలో కొబ్బరి నీటితో బ్లెండ్ చేస్తే చక్కని శీతల పానీయం తయారవుతుంది. ఈ జ్యూస్‌ను ఉపాహారంగా లేదా బ్రేక్‌ఫాస్ట్ పానీయం లాగా ఉపయోగించవచ్చు. అంజీర్ జ్యూస్ తాగడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది అంజీర్‌లో ఉండే అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను చక్కబెట్టడంలో సహాయపడుతుంది. మలబద్ధకం ఉన్నవారికి ఇది బాగా ఉపశమనం ఇస్తుంది. హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది పొటాషియం మరియు యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేసే విధంగా పనిచేస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతుంది విటమిన్‌లు, ఖనిజాలు కలిసిన ఈ పానీయం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది తక్కువ కేలరీలతో ఎక్కువ ఫైబర్ ఉన్న అంజీర్ జ్యూస్, ఆకలిని నియంత్రించి బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది అంజీర్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి నూర్పుతనం అందించి యవ్వనాన్ని కాపాడుతాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించగలదు సాధారణ మోతాదులో తీసుకుంటే, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎముకల బలానికి తోడ్పడుతుంది అంజీర్‌లో ఉన్న కాల్షియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు ఎముకల దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. నిద్ర సమస్యలకు ఉపశమనం అంజీర్‌లోని ట్రిప్టోఫాన్ అనే సహజ రసాయనం నిద్రను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది శ్లేష్మం తగ్గించడంలో, గొంతునొప్పిని శాంతింపజేయడంలో ఇది ఉపయోగకరంగా పనిచేస్తుంది. మూత్రపిండాల్లో రాళ్ల నివారణ అంజీర్ మూత్రవిసర్జనను ప్రోత్సహించే లక్షణాలతో, మూత్రపిండాల్లో రాళ్లను ఏర్పడకుండా నిరోధించవచ్చు.



## సొరకాయ అప్పాలు..ఒకటి రెండుతో ఆగరు,ఎలా చేసుకోవాలో చూడండి

సొరకాయ అప్పాలు తయారీకి కావలసిన పదార్థాలు -400 గ్రాముల లేత సొరకాయ తరుగు -ఉప్పు -కరివేపాకు -కొత్తిమీర -పచ్చిమిర్చి -బియ్యం పిండి -నువ్వులు -నానబెట్టిన పెసరపప్పు -నానబెట్టిన పచ్చి శెనగపప్పు -జీలకర్ర -ఉల్లిపాయ తరుగు -ఆయిల్.

సొరకాయ అప్పాలు తయారీ విధానం -ముందుగా లేత సొరకాయ ముక్కను శుభ్రంగా కడిగి తరుగుకొని పక్కనపెట్టుకోవాలి. -తర్వాత మిక్సీ గిన్నెలో 10 పచ్చిమిర్చి,అర స్పూన్ ఉప్పు వేసి నీళ్లు పోయకుండా కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసుకోవాలి. -ఇప్పుడు సొరకాయ తురుములో కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసి పచ్చిమిర్చి పేస్ట్, ఉల్లిపాయ తరుగు, 1 టేబుల్ స్పూన్ జీలకర్ర, 1 కప్పు సన్నగా తరిగిన కొత్తిమీర, అరకప్పు సన్నగా తరిగిన కరివేపాకు, పావుకప్పు నువ్వులు, గంటసేపు నానబెట్టిన పావు కప్పు పెసరపప్పు, గంట సేపు నానబెట్టిన పావు కప్పు పచ్చిశెనగపప్పు,రుచికి సరిపడా ఉప్పు వేసి మొత్తం కలిసేలా కలపాలి. -తర్వాత అందులో 3 కప్పుల బియ్యం పిండి వేసి(సొరకాయ తరుము ఎన్ని కప్పులు వస్తే బియ్యం పిండి అన్ని కప్పులు ఉండాలి)వేసి కలిపి తర్వాత కొంచెం కొంచెం నీళ్లు పోసుకుంటూ కలుపుకోవాలి. మరీ గట్టిగా లేదా మరీ పలుచగా కలపకూడదు. -తర్వాత ఆ పిండిని ముద్దల్లా చేసి పెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేసి అందులో పిండి ముద్దల్ని కొంచెం మందంగా గారెల షేపులో వత్తుకొని ఆయిల్ లో వేసి వేయించాలి. అంతే సొరకాయ అప్పాలు రెడీ. వీటిని చల్లారని తర్వాత తిన్నా కూడా అద్భుతమైన రుచితో ఉంటాయి.

# సినిమా న్యూస్

## సమ్మర్ కంటే ఘాటుగా సుప్రితా గ్లామర్ డోస్


తెలుగు ఇండస్ట్రీలో నటిగా మంచి గుర్తింపు అందుకున్న సురేఖవాని సోషల్ మీడియాలో కూడా మంచ్చి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఇక ఆమె కూతురు సుప్రితా ఫ్యాషన్ వరల్డ్ లో డిఫరెంట్ సెలెబ్రిటీగా ఎదిగింది. బిగ్ బాస్ షో ద్వారా గుర్తింపు పొందిన ఈ బ్యూటీ, సోషల్ మీడియా వేదికగా తన అందంతోనే కాదు, ఆత్మవిశ్వాసంతోను విభిన్నంగా నిలుస్తోంది. గ్లామర్ ఫోటో షూట్స్, బోల్డ్ స్టైల్‌తో యూత్‌లో ప్రత్యేకంగా ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె లేటెస్ట్ పోస్ట్‌లు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. బీచ్ పూల్‌లో విహరిస్తూ, ఒక చేతిలో కాఫీ, మరోచేతిలో కాక్‌టెయిల్‌తో సన్‌బాత్ తీసుకుంటూ కనిపించింది. గ్లామరస్ డ్రెస్సింగ్, కూల్ గాగుల్స్, నాజూకుగా ఉన్న ఆ లుక్ చూస్తే, ఫ్యాషన్ ఫోటోషూట్‌లకు పోటీగా ఉంటుంది. ఆమె స్టైల్, ఎటిట్యూడ్ కలిసి చూస్తే ఓ సినిమా పోస్టర్‌లా ఫీలవుతుంది. ప్రస్తుతం సుప్రితా షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఓ వైపు బీచ్, మరోవైపు క్లియర్ స్కై బ్యాక్డ్రాప్‌లో ఆమె లుక్ నెట్టింట్లో హీట్ పెంచుతోంది. ట్రెండీ టాప్ ను హైలైట్ చేస్తూ ఫోటో గ్రేస్‌ను పెంచింది. కామెంట్స్‌లో యూత్ పాజిటివ్ గా పొగిడేస్తున్నారు. 'సూపర్ గ్లామర్', 'బోల్డ్ బ్యూటీ' అంటూ కాంప్లిమెంట్లు కురిపిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఫ్యాషన్ ఫోటోషూట్లతో పాటు వెబ్ సిరీస్, స్మాల్ రోల్స్‌లో కనిపిస్తూ తన రేంజ్ పెంచుకుంటూ పోతోంది సుప్రితా. అయితే ఆమె ఫోటో షూట్ మాత్రం ఎప్పుడూ ట్రెండ్‌లో ఉంటుంది. ముఖ్యంగా యూత్‌లో ఆమె ఇమేజ్ గ్లామర్ మాయాజాలంలా మారింది. ఈ మధ్య ఆమె షేర్ చేస్తున్న ప్రతి పోస్టు పెద్ద స్థాయిలో వైరల్ అవుతోంది. ఇక ఈ తాజా



బీచ్ ఫోటోషూట్ చూస్తే, ఆమె క్రేజ్ ఎలా పెరిగిందో అర్థమవుతోంది. గ్లామర్, స్టైల్, కంఫిడెన్స్ మిక్స్ చేసిన ఆమె లుక్ అభిమానులను ముగ్ధులను చేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతుండగా, ఆమె వచ్చే ప్రాజెక్ట్స్ పైన కూడా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## మిస్టర్ పర్ఫెక్ట్ మళ్లీ కావాలంటే సాధ్యమేనా..?



డార్లింగ్, మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి వంటి మీడియం రేంజ్ సినిమాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్న ప్రభాస్ స్టార్‌డం, క్రేజ్ ప్రస్తుతం మరో లెవల్ అనడంలో సందేహం లేదు. ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమాలు మినిమం వెయ్యి కోట్ల వసూళ్లు నమోదు చేయగల సత్తా ఉన్న ప్రాజెక్ట్‌లు అనడంలో సందేహం లేదు. ప్రభాస్‌తో సినిమా చేయాలంటే దర్శకులకు లక్ ఉండాలి, ప్రభాస్ సినిమాలో హీరోయిన్స్ గా నటించాలంటే మినిమం స్టార్ హీరోయిన్ అయ్యి ఉండాలి. ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు మాత్రమే కాకుండా మరో మూడు నాలుగు సినిమాలు సైతం చేసేందుకు రెడీగా ఉన్నాడు. ఈ సమయంలో ఆయన పాత క్లాసిక్ సినిమాలు రీ రిలీజ్ అవుతున్నాయి. ప్రభాస్ ఫ్యాన్స్‌కి డార్లింగ్, మిస్టర్ పర్ఫెక్ట్, బుజ్జిగాడు సినిమాలతో పాటు మరికొన్ని సినిమాలు మోస్ట్ ఫేవరేట్. ఆ సినిమాలను ఎన్ని సార్లు రీ రిలీజ్ చేసినా చూస్తాం అంటూ అభిమానులు సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. అంతే కాకుండా ప్రభాస్, కాజల్ అగర్వాల్ కలిసి ఎన్ని సినిమాల్లో నటించినా చూసేందుకు సిద్ధం అంటూ అభిమానులు పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. ప్రభాస్, కాజల్ అగర్వాల్ కాంబోలో ఇప్పటి వరకు మిస్టర్ పర్ఫెక్ట్, డార్లింగ్ సినిమాలు వచ్చాయి. ఆ రెండు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఆ సమయంలో కాజల్‌తో ప్రభాస్ ప్రేమలో ఉన్నాడనే పుకార్లు సైతం షికార్లు చేశాయి. దాంతో ఇద్దరి కాంబోకి మరింత క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ హీరో, మరో వైపు కాజల్ పెళ్లి చేసుకుని, తల్లి అయ్యి కెరీర్‌లో అలా అలా ముందుకు సాగుతుంది. సినిమాలు చేయాలని ఆమె అనుకుంటున్నా ఆమెకు పెద్దగా ఆఫర్లు మాత్రం దక్కడం లేదు. వచ్చిన చిన్నా చితక సినిమా ఆఫర్ల కారణంగా ఆమెకు పెద్దగా ప్రయోజనం దక్కడం లేదు. అయినా కూడా ఆమె ఇండస్ట్రీని వదిలి వెళ్లడం లేదు. ఈ సమయంలో ప్రభాస్ తన ప్రస్తుత సినిమాల్లో ఏదో ఒక సినిమాలో కాజల్‌తో కలిసి నటిస్తే చూడాలని ఉందని కొందరు నెటిజన్స్ సోషల్ మీడియా ద్వారా పోస్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభాస్, కాజల్ అగర్వాల్ అభిమానులు మళ్లీ మిస్టర్ పర్ఫెక్ట్ కాంబో కావాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రభాస్ చేస్తున్న ప్రతి సినిమా వందలు కోట్లు దాటి వేల కోట్ల మార్కెట్‌కి చేరింది. అలాంటి సినిమాలకు ప్రతి విషయంలోనూ లెక్కలు వేస్తారు. ప్రభాస్‌తో సినిమా అంటే హీరోయిన్ విషయంలో కచ్చితంగా చాలా అంచనాలు, ఆలోచనలు ఉంటాయి. కనుక ప్రభాస్ చేయబోతున్న సినిమాల్లో ఎప్పటికీ కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించే అవకాశాలు ఉండక పోవచ్చు అంటున్నారు.


## టాలీవుడ్‌పై చాలా ఆశలు పెట్టుకుంది..!



మెగాస్టార్ చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' సినిమాలో బాస్ పార్టీ, బాలకృష్ణతో 'డాకు మహారాజ్' సినిమాలో దబిడి దిబిడి సాంగ్ చేయడం ద్వారా టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ ఐటెం సాంగ్ హీరోయిన్‌గా ఊర్వశి రౌతేలా నిలిచింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాల్లో ఐటెం సాంగ్ అనగానే ఈ అమ్మడి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఊర్వశి రౌతేలా మాస్ ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు తెలుగులో ఈమె చేసిన దాదాపు అన్ని సాంగ్స్ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఎక్కువ ఆఫర్లు వస్తున్నాయి. పైగా హీరోయిన్స్ రేంజ్‌లో ఈమె పారితోషికంను అందుకోవడం కూడా కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. పారితోషికం భారీగా దక్కుతున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ఈమె చాలా ఆసక్తిగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో తాను బిజీ స్టార్ అన్నట్లుగా జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గొప్ప తాను తెగ చెప్పుకుంది. చాలా మంది దర్శకులు నన్ను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి సినిమాల్లో నన్ను నటింపజేసేందుకు పోటీ పడుతున్నారంటూ కాస్త అతిగా వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా చేసిన ఈ వ్యాఖ్యల గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. డాకు మహారాజ్ తర్వాత ఊర్వశి కొత్త సినిమాలతో వచ్చిందే లేదు. బ్లాక్ రోజ్ అనే సినిమాలో నటిస్తుంది. కానీ అది ఎప్పటికీ వస్తుంది అనే విషయమై క్లారిటీ లేదు. అయినా కూడా ఈ అమ్మడు టాలీవుడ్‌లో తనకు వచ్చే అవకాశాల గురించి, ముందు ముందు చేయబోతున్న సినిమాల గురించి చాలానే ఆశలు పెట్టుకుని ఉంది. హిందీలో ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ టాలీవుడ్ పైనే ఈమెకి మోజు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్‌గా పేరు దక్కించుకున్న ఈ అమ్మడు హీరోయిన్‌గానూ ఆఫర్లు వస్తాయేమో అనే నమ్మకంతో కనిపిస్తుంది. ముందు ముందు ఈ అమ్మడి జోరు ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. 2013లో సింగ్ సాబ్ ది గ్రేట్ అనే సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ అమ్మడు దశాబ్ద కాలంలోనే అత్యధిక సినిమాల్లో నటించి మెప్పించింది. పలు సినిమాల్లో గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక సాంగ్స్ చేయడం ద్వారా కూడా మరింతగా పాపులారిటీని సొంతం చేసుకుంది. తమిళ్‌లో ఈమె ది లెజెండ్ అనే సినిమాలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత తమిళ్ నుంచి ఆఫర్లు వచ్చినా కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి ఊర్వశి రౌతేలా హిందీ, తమిళ్, తెలుగు, బెంగాలీ భాషల్లోనూ నటించడం ద్వారా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం ఈమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో తెలుగు సినిమాలను ఎక్కువ చేయాలని ఆశ పడుతోంది.

## బర్నింగ్ స్టార్ బ్యూటీ అలియాభట్ లా ఫేమస్!

ఇండస్ట్రీకి ఎన్నెన్నో కలలు..ఆశయాలతో వస్తారు. కానీ వాళ్లలో సక్సెస్ అయ్యేది అతి కొద్ది మందే. ప్రతిభతో పాటు ఆవగింజంత అదృష్టం కూడా కలిసొస్తేనే ఇక్కడ సక్సెస్ అయ్యేది. అందులో హీరో యిన్ల విష యంలో కాంపిటీషన్ పీక్స్ లో ఉంటుం దని చెప్పాల్సిన పనిలేదు. కొత్త నీరు వచ్చే కొద్ది పాత నీరు పోతుంది . సక్సెస్ అయిన కొత్త వాళ్లంతా సీనియర్ భామలతో మమేకమై కలిసి పనిచేస్తూ ముందుకెళ్తుంటారు.టైర్ 3 భామల విషయానికి వస్తే వీళ్లలో సక్సెస్ రేట్ చాలా తక్కువగా ఉంటుంది. నాలుగైదు సినిమాలు చేసి వెళ్లిపోవడం తప్ప స్థిరంగా పనిచేయడం అన్నది అందరికీ సాధ్యం కాదు. తాజాగా ఆర్తీ గుప్తా అనే మరో కొత్త భామ ఎంట్రీ ఇచ్చింది. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు హీరోగా నటించిన %-%సోదరా%-% సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాలపై ఆర్తి గుప్తా చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. హిట్ అందుకుని బిజీ నాయికగా మారుతాననే ధీమా వ్యక్తం చేసింది. ఓసారి ఈ భామ వ్యక్తిగత విషయాల్లోకి వెళ్తే అమ్మడిది చండీఘడ్. ప్రస్తుతం ముంబైలో స్థిరపడింది. కొన్ని బాలీవుడ్ సినిమాలు కూడా చేసిందిట. ఆ అనుభవంతోనే టాలీవుడ్ కి వచ్చినట్లు తెలిపింది. తెలుగు సినిమాల్లో స్థిరపడాలి?



అన్న ఆలోచనతో ఉన్నట్లు వెల్లడించింది. అన్ని తరహా సినిమాలు చేయాలం టోంది. బాలీవుడ్ లో అలియాభట్ నటన అంటే ఇష్ట అంటోంది. ఆమెలా శక్తివంతమైన పాత్రలు పోషిం చాలని ఉందని తెలిపింది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com